# ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

## యుటియఫ్ మహిళా విభాగం

**తేది. 23.12.2011**

**గౌరవ ముఖ్యమంత్రిగారికి,**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

హైదరాబాదు.

**అయ్యా!**

**విషయం: మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగినులకు 2 సం॥ల శిశు సంరక్షణ సెలవు, ఉద్యోగినుల అత్తమాలను డిపెండెంట్సుగా గుర్తించుట మొదలైన సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి.**

***

కేంద్రప్రభుత్వం మహిళా ఉద్యోగులకు 2008 సెప్టెంబరు 11న మెమో నం. 13018/2/2008 ఎస్టాబ్లిష్‌మెంట్ (ఎల్) ద్వారా 2 సం॥ల శిశుసంరక్షణ సెలవును మంజూరు చేసింది. అందుకనుగుణంగా కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ (మన రాష్ట్రంలో పనిచేస్తున్న కేంద్ర సర్వీసుల్లో ఉన్న వారితోసహా) ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. ఈ సెలవులను ఒకే మారుకాకుండా పిల్లలు 18 ఏళ్ళ వయసు వచ్చేవరకు విడివిడిగా ఉపయోగించుకోవచ్చును. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ స్థానంలో ఒంటరి కుటుంబాలు ఏర్పడడం, మారుతున్న కాలంలో మారుతున్న విలువలు, ఎలక్ట్రానిక్ మీడియా, చదువుల్లో పోటీ వాతావరణం, వీటికితోడు నానాటికి పెరుగుతున్న జీవన వ్యయంతో తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగస్థులు కావడంతో పిల్లల ఆలనాపాలనా క్లిష్టమవుతున్నది. పిల్లలకు బాలారిష్టాలు, కౌమార దశలో వచ్చే మానసిక, శారీరక సమస్యలు ఉత్పన్నమయినప్పుడు తల్లి అవసరం ఎంతో ఉంటుంది. పిల్లలు ఎదిగి తమకు తాము ఉపయోగపడడంతోపాటు కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే రీతిలో ఎదగవలసిన అవసరం ఉన్నది. ఈ అవసరాన్ని గుర్తించి **కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులతో సమానంగా రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయులకు 2 సం॥ల శిశు సంరక్షణ సెలవును మంజూరు చేయగలరు.**

**2. మహిళా ఉపాధ్యాయుల అత్తమామలు కూడా కుటుంబ సభ్యులుగానే వుంటున్న విషయం విదితమే. కానీ వారిని డిపెండెంట్స్‌గా పరిగణించకపోవటం వలన వారి ఖర్చులను కూడా మహిళా టీచర్ల జీతాలనుండే భరించాల్సి వస్తున్నది. కనుక మహిళా టీచర్ల అత్తమామలను డిపెండెంట్స్‌గా అనుమతించాలని కోరుచున్నాము.**

**3. రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో రక్షిత మంచినీరు, మూత్రశాలలు, అవసరమైన వాడుకునే నీరు, మూత్రశాలలను శుభ్రపరిచే సౌకర్యం, ప్రహరీ గోడల నిర్మాణాలు లేవు. ఇంటి నుండి బయలుదేరినప్పటి నుండి ఇంటికి చేరుకునే వరకు తగు స్థాయిలో నీరు, ఆహారం తీసుకోకపోవడంతో ఎదిగిన ఆడ పిల్లలు, గర్భిణీ ఉపాధ్యాయినులు, యాభైఏళ్ళు దాటిన వారు వివిధ ఇబ్బందులు, అనారోగ్యాలతో బాధపడుతున్నారు. కనుక అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుచున్నాము.**

రాబోవు మహిళా శత వార్షికోత్సవ ముగింపు ఉత్సావాల నాటికి అయినా సమస్యలను పరిష్కరింపచేసి రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థినులకు, మహిళా ఉపాధ్యాయులకు మేలు చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

**కృతజ్ఞతలతో .....**

| క్ర.సం. | పేరు | పాఠశాల | మండలం | జిల్లా | సంతకం |
|---|---|---|---|---|---|